# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 28, అక్టోబర్ 2025


# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయింపు

**★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం లక్కీ డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్‌లో గల పివిఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన లక్కి డ్రా కార్యక్రమానికి ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి నంద గోపాల్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ విధానం ద్వారా దుకాణాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణాల కొరకు 1 వేయి 712 దరఖాస్తులు వచ్చాయని, 73 దుకాణాలకు లక్కీ డ్రా తీయడం జరిగిందని తెలిపారు. నూతన మద్యం మిగతా 2లో..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**❋ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జి1 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం రౌటసంకేపల్లి గ్రామానికి చెందిన పోతిని చిన్న వెంకటస్వామి తనకు గల భూమిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నానని, ఉత్పత్తి అయినందున విక్రయించుటకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్‌పేట మండల కేంద్రానికి చెందిన పాముల నందు తాను గతంలో ఎల్లూర్ గ్రామ శివారులో కొనుగోలు చేసిన భూమికి పట్టా మంజూరు చేయాలని, చింతలమానేపల్లి మండలం కేంద్రానికి చెందిన ఇప్ప కోసం తన పేరిట ఉన్న భూమికి పట్టా పాసు పుస్తకం కొరకు దరఖాస్తు చేసుకున్నానని, జారీ చేయాలని, కాగజ్ నగర్ పట్టణం ద్వారకా నగర్ కాలనీకి చెందిన కత్తెరపాక ప్రమీల తనకు గతంలో ఆసరా పింఛన్ వచ్చేదని, 6 సంవత్సరాలుగా రావడం లేదని, లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన బానోత్ అనూష బాయి తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని, కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మిగతా 2లో..



# తుఫానుతో పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

**■ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



తుఫానుతో పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఎఫ్‌సిఐ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ రాబోయే 2, 3 రోజులలో తుఫాను కారణంగా వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయా పంట కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల నుండి నిబంధనల ప్రకారం మద్దతు ధరతో ఆయా పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, పలు శాఖల అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేయడం కొరకు 40 కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని, మిగతా 2లో..



# నిందితులను కఠినంగా శిక్షించాలి

**❖ పరువు హత్యకు గురైన శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలి**

**❖ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం మండలంకు చెందిన ఇటీవల పరువు హత్యకు గురైన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి కుటుంభాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ ఎదుట ధర్నా మిగతా 2లో..



# అభివృద్ధికి ఆమడ దూరంలో బోథ్

## అభివృద్ధికి రాజకీయ ముసుగు

**బోథ్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని జనాభా 12582, 17 వార్డులు, 21 గ్రామపంచాయతీ గల బోథ్ మండలం జిల్లాలోని అతిపెద్ద నియోజకవర్గం కానీ అభివృద్ధి లో శూన్యం. ఇక్కడి రాజకీయాలు గల్లీలో కాకుండా ఢిల్లీ వరకు తమ చత్త చాటే రాజకీయాలు ఉన్నాయని గొప్పలు చెప్పుకునే నాయకులు, వేరే మండలనికి తరలిపోయి న ప్రభుత్వ కార్యాలయలను తీసుకురావడంలో విఫలమవుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్రం, మినీ స్టేడియం, హామీలు వినతి పత్రల వరకు మాత్రమే ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్స్ వస్తూపోతున్నాయి. ప్రజల ద్వారా లబ్ధి పొంది ఎలక్షన్స్‌లలో గెలుపొంది ఎమ్మెల్యేలు ఎంపీలుగా పదోన్నతులు పొందుతూ వాళ్ల స్థాయిని పెంచుకుంటున్నారే తప్ప మండల అభివృద్ధికి సహకరించిందే లేదని అంటున్న స్థానిక వాస్తవ్యులు బోథ్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని మండల వాస్తవ్యులు టెంట్లు వేసుకొని మరి నిరవధికక సమ్మెలు చేపట్టారు. ఎలక్షన్ల సమయంలో కాంగ్రెస్ సభకు హాజరైన అప్పటి కాంగ్రెస్ నాయకుడు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి బోథ్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తానని సభను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికీ రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రెవెన్యూ డివిజన్ ఊసే లేదని మండల వాసులు వాపోతున్న. బోథ్ సివిల్ కోర్టును వేరే మండలానికి తరలించేందుకు విశ్వ ప్రయత్నాలు జరిగాయి. కానీ స్థానిక మిగతా 2లో..



## లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)

పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, దుకాణాల వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేయడం జరిగిందని, లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ చేయడం జరిగిందని, టోకెన్ కలిగి ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దుకాణం పొందిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

పాలకుర్తి సంతరక్క తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, బెజ్జూర్ మండలం సోమిని గ్రామానికి చెందిన అల్లూరి లింగయ్య తన భూమి ధరణి పోర్టల్‌లో ఇతరుల పేరిట పట్టా అయినందున సవరించి తన పేరిట పట్టా మంజూరు చేయాలని, కాగజ్‌నగర్ పట్టణంలోని న్యూ కాలనీకి చెందిన కామ్రే మాధవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రెబ్బెన మండలం కొండపల్లి గ్రామంలోని బుద్ధనగర్ వాసులు తాము 20 కుటుంబాలు నివాసం ఉంటున్నామని, తమకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని, తిర్యాణి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన టేకం పోసు బాయి తాను 5వ తరగతి వరకు చదివి ఉన్నానని, కిరాణా షాపు ఏర్పాటు కొరకు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, గ్రామీణ అభివృద్ధి సంస్థలలో మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నానని, రుణం మంజూరు చేయాలని పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

## తుఫానుతో పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు 24 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలుకు సిసిఐ ఆధ్వర్యంలో 18 జిన్నింగ్ మిల్లులను గుర్తించి నవంబర్ మొదటి వారంలో కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే 2, 3 రోజులలో తుఫాను వల్ల పంటలు నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మార్కెటింగ్ శాఖ అధికారి అస్వక్ అహ్మద్, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాపాస్ యాప్‌పై రైతులకు అవగాహన

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతులకు కిసాన్ కపాస్ యాప్ గురించి వ్యవసాయ అధికారి అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులకు కిసాన్ కాపాస్ ద్వారా స్లాట్ బుకింగ్ ఎలా చేయాలి అనే యాప్ గురించి రైతులకు వివరించారు. రైతులు తప్పని సరిగా మొబైల్ ఫోన్ ఓటిపి గురించి వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సౌద్, వ్యవసాయ విస్తరణాధికారి సంతోష్, మారుమూల గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# నిందితులను కఠినంగా శిక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)



నిర్వహించారు. అనంతరం జిల్లా అదరపు కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతు శ్రావణితో పాటు తన కడుపులో ఉన్న పాప కూడా హత్యకు గురి అయినందున రెండు హత్యలకు సంబంధించి కేసులు నమోదు చేయాలని, ఎఫ్ఐఆర్‌లో కుటుంబ సభ్యుల పేర్లు పొందుపర్చాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణను వేగవంతం చేయాలని పలు డిమాండ్లు చేశారు. శ్రావణి భర్త శేఖర్ పాత్ర ఉన్నందున అతన్ని కూడా అరెస్టు చేయాలని, కుల దురహంకార హత్యపై జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించాలన్నారు. శ్రావణి కుటుంభానికి రూ. 25 లక్షల నష్టపరిహారాన్ని అందజేసి హత్యకు కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమెదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు మాలశ్రీ, కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సిపిఎం పార్టీ నాయకులు ఆనంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్, కార్యదర్శి కార్తీక్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## పారదర్శకతకు మరో పేరు సింగరేణి

**బెల్లంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

దేశంలోనే అత్యంత పారదర్శకత ఉన్న సంస్థ సింగరేణి అని కె. వెంకటేశ్వర్లు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ అన్నారు. సోమవారం గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన విజిలెన్స్ వారోత్స వాల సమావేశానికి డైరెక్టర్ పీపీ ముఖ్య అతిథిగా హాజరై జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డితో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటా ముందున్న వారిపైన నిఘా ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం సాంకేతికత పెరిగిపోయిందని ఎదుటి వారితో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అవినీతి ఏ రంగంలో అయిన అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని ఫలితం దేశ పురోభివృద్ధిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అవినీతి లేకుంటే సమాజం అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం అవినీతికి వ్యతిరేకంగా నిజాయితీగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు కిరణ్, డీజిఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, పర్స నల్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సీనియర్ పర్స నల్ అధికారి డి. ప్రశాంత్, అన్ని విభాగాల అధిపతులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేట పోలీస్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

రామగుండం కమిషనరేట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు లక్షటపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా పట్టణంలోని గాంధీ చౌక్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ అనేక మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పోలీస్, సత్యసాయి సేవా సమితి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో బోథ్

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవాదులు, నాయకులు పట్టు వదలని విక్రమార్కుడిగా పోరాడి నూతన భవనాన్ని మండలంలోనే నిర్మించే విధంగా చేశారు. 28 కోట్లు వంద పడకల సి.హెచ్.సి ఆసుపత్రి 2023లో నూతన భవన నిర్మాణం చేపట్టారు. 2024లో నిర్మాణం పూర్తి చేసి పరికరాలతో సహా అప్పజెప్పే సమయం పూర్తయిన కాంట్రాక్టర్ బిల్లులు రాక మధ్యలోనే ఆగిపోయింది. ఆయా పార్టీల నాయకులు వాట్సాప్ గ్రూపుల్లో వారి పార్టీలకు సంబంధించిన గొప్పలు చెప్పుకుంటూ పరస్పర విమర్శలు చేసుకుంటున్నారే తప్ప అభివృద్ధి పాట్ల చిత్తశుద్ధి చూపడం లేదంటున్న పట్టణ వాసులు. కొందరైతే ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ గంటల తరబడి తిష్ట వేస్తూ వైద్యులను ప్రకటనలు ఇవ్వాలని కోరగా తిరస్కరించిన వైద్యుల రిజిస్టర్ల సైతం ఫోటోలు తీసి వేధింపు చర్యలకు పాల్పడడం. అది ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏది ఏమైనా మండలం చుట్టూ అలుముకున్న చీకటి తెరల నుండి బయటకు వచ్చి బోథ్ మండలాన్ని అభివృద్ధి పరిచే దిశగా ముందుకు సాగాలని ప్రజలు కోరుకుంటున్నాను.

## బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు పర్యటన

**బెల్లంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డితో కలిసి సోమవారం పర్యటించారు. ఉదయం జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతిని సమీక్షించారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున ఉత్పత్తి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిత్యం 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఖైరిగుర ఓసి నుండి పని స్థలాలను తనిఖీ చేశారు. ఉత్పత్తి లో భాగస్వాములు అవుతున్న మహిళా ఉద్యోగులతో మాట్లాడారు. మగ ఉద్యోగులతో సమానంగా వారు చేస్తున్న పనులను చూసి అభినందించారు. బ్లాస్టింగ్ పనులు ఎలా చేస్తున్నారో ఉద్యోగులు డైరెక్టర్‌కు వివరించారు. ఇలాగే పనిచేస్తే పదోన్నతులు త్వరగా కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎస్ఓటు జీఎం కె. రాజమల్లు, మేనేజర్ జే. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి

# 22 నెలల్లో 451 కోట్ల నిధులు

*** బెల్లంపల్లి రూపు రేకలు మార్చేందుకు ఎమ్మెల్యే వినోద్ కృషి * బీఆర్ఎస్ పార్టీ నేతల కాలం చెల్లిపోయింది**

*** తప్పుడు విమర్శలు చేస్తే ప్రజలు ఉపేక్షించరు * కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల రవి స్పష్టీకరణ**

బెల్లంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కేవలం గెలిచిన 22 నెలల్లోనే నియోజకవర్గ అభిరుద్ధికి నిధులు తీయిసుకు వచ్చారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల రవి తెలిపారు. సోమవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం అదోగతిపాలయింద న్నారు. షోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీ చోటానేత హోదాను మరిచి ఎమ్మెల్యే వినోద్ పై తప్పుడు విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. బెల్లంపల్లి ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ బెల్లంపల్లికి రూ॥ 350 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు చేయించారాని, అంతే కాకుండా పేద విద్యార్థులకు టెక్నికల్ విద్యనందించేందుకు ఐటీసీ ని కూడా ఎమ్మెల్యే మంజూరు చేయించారాని రవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వినోద్ సింగరేణి యాజమాన్యంతో చర్చించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశలు కల్పించేసందుకు మెగా జాబ్ మేళా నిర్వహించారని ఆయన తెలిపారు. జాబ్ మేళాలో ఆన్ లైన్ ద్వారా 9976 రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు జాబ్ మేళాకు 6547 మంది నిరుద్యోగులు హాజరుకాగా వారిలో 3039 మంది కి ఉద్యోగ నియామకపు పత్రాలు అందజేశారని రవి తెలిపారు. నిరుద్యోగులకు రూపాయి కూడా ఖర్చులేకుండా ఉచితంగా జిరాక్స్ పత్రాలు కూడా తీసుకునేందుకు సింగరేణి సంస్థ జిరాక్స్ మిషన్ లను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే తప్పేంటని బీఆర్ఎస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిని పదేళ్లలో గాలికి వదిలేసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే వినోద్ చేస్తున్న అభివృద్ధినిచూసి ఓర్వలేక షోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్




ద్వారా రూ॥ 19.81 కోట్లతో రోడ్లు, రూ॥ 6.14 కోట్లతో పాటశాలలకు కంపౌండ్ వాల్స్ నిర్మించారని, రూ॥ 7.03 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల, అంతే కాకుండా అభివృద్ధి కొరకు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ రూ॥ 10 కోట్లు, డిఎంఎఫ్‌టీ నిధులు రూ,, 10 కోట్లు, సీఎస్ఆర్ నిధులు రూ॥ 3.4 కోట్లతో, సీఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ॥ 17 కోట్లతో చేపట్టిన పలు పనులు కొన్ని పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. అమృత్ 2.0 పథకం కింద రూ॥ 61.50కోట్ల తో బెల్లంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటినందించే పనులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. పీఎంజెన్ దన్ పథకం కింద రూ॥ 2.83 కోట్లు, పీఎంజీఎస్‌వై కింద రూ॥ 1.93 కోట్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ॥ 1.43 కోట్లు, 202324 స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు రూ॥ 1.29 కోట్లు, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ॥ 5.40 కోట్లతో గ్రామాల్లో మురికి కాలువలు, రోడ్ల పనులు పూర్తయ్యాయన్నారు. పాఠశాలల మరమత్తులకు రూ॥ 3.20 కోట్లు, ఇరిగిషన్ నిధులు రూ॥ 64 లక్షలు, ఐటీడీఏ నిధులు రూ॥ 23 కోట్ల తో గ్రామాల్లో రోడ్లు, నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు కూడా పేద ప్రజలకు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వినోద్ నియోజక వర్గంలో ఇళ్ళు లేని పేద ప్రజలకు 3,500 ఇందిరమ్మ ఇళ్ళు మంజురు చేయించారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని రాంనగర్, మండలంలోని చర్లపల్లిలలో రూ॥ 20 లక్షలతో నూతన పాటశాల భావనాలు నిర్మించడం జరిగిందన్నారు. నెన్నెల, బెల్లంపల్లి లోని కేజీవీబీ పాటశాలల భవనాలకు రూ॥ 6 కోట్లు, తాండూర్‌లో హాస్టల్‌కు రూ॥ 2 కోట్లు, బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ॥ 18 కోట్ల నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నాటి బీఆర్ఎస్ పాలకులు పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక కోటి మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన విహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రహించాలని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వినోద్ పై తప్పుడు విమర్శలు మానుకోవాలని లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడం మహేష్, మైదం రమేష్, గోలేటి స్వామి, మారపాక వంశీ, బండి రాము, కన్నూరి రాజలింగు తదితరులు పాల్గొన్నారు.



## గోలేటి ఉపరితల గనితో పూర్వవైభవం

బెల్లంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార

గోలేటి ఉపరితల గని ప్రారంభం అయితే బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం వస్తుందని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గోలేటిలోని సింగరేణి అతిథి గృహంలో కొమురం భీం ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోలేటి ఓసి ఆవశ్యకతను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రస్తుతం ఒక్క ఖైరిగుర ఉపరితల గని నుండి మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. గోలేటి ఓసి త్వరగా ప్రారంభం అయ్యేందుకు తమ వంతు సహకారం అందించాలని ఆమెను కోరారు. అనంతరం జీఎం ఎం. విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లుతో కలిసి ఎమ్మెల్యేను సన్మానించి మొక్కను బహూకరించారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**- ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్**

ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పి, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లతో ఫోన్‌లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేసినట్లు తెలిపారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని స్పష్టం చేశారు.

## ఛట్‌పూజ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కాగజ్‌నగర్,అక్టోబర్ 27 ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు గ్రౌండ్లో సోమవారం సాయంత్రం సూర్యాస్తమయం సందర్భంగా జరిగిన ఛట్ పూజ ఉత్సవాల్లో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్యారాధనను విశేషంగా భావించే ఉత్తర భారతీయులు జరుపుకునే ఈ పండుగ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం చెందిందని అన్నారు. ఉత్సవాల కోసం తగిన ఏర్పాట్లు చేసిన ఎస్పీఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్లు ఈడి మిశ్రాజీ, సీఎస్ఓ సతీష్ సింగ్, నాయకులు సంతోష్ ఠాకూర్, రమాకాంత్ యాదవ్, కొండ తిరుపతి, దేశ్ముఖ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టీల్ గ్లాసులు పంపిణీ

జన్నారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. జన్నారం మండలం లోని కలమడుగు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం రోజున లయన్స్ క్లబ్ అధ్యక్షులు తోట లచ్చన్న విద్యార్థులు త్రాగు నీరు తాగడానికి స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎర్ర ప్రవీణ్, సభ్యులు అనుముల రాజన్న, శ్రీకాంత్ రెడ్డి, అంజి తరావు, మల్యాల బాబు, కొమురవెల్లి లచ్చన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టరాజమౌళి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డిసిపి

బెల్లంపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం రోజున మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసారు. తాళ్ళగురిజాల పిఎస్ పరిధిలో జరుగుతున్న నేరాలు వాటి గురించి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు.పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రిసెప్షన్ ఆఫీసర్ మరియు పోలీస్ సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, అనుమానితుల పైన నిరంతర నిఘా పెట్టాలని, సైబర్ నేరాలు, గంజాయి మత్తు పదార్థాలు, పోక్సో చట్టం, షీ టీం, భరోసా సెంటర్, 100 డయల్ పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు. కాగా పోలీస్ స్టేషన్‌లోని ఫైళ్ళు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్, పరిసరాలను పరిశీలించి ఎస్.ఐ బి.రామకృష్ణ ను, సిబ్బందిని అభినందించారు. డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్ మరియు బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.హనోక్ ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## - రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి



**నస్పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో వరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్‌లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 301 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్ దీక్షభూమిలో ఘనంగా ధర్మచక్ర పరివర్తన దినోత్సవం

**కాగజ్‌నగర్ రూరల్,అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్‌లోని మీరాతాయి అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్షభూమిలో సోమవారం 23వ ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షువులు,అంబేద్కర్ వాదులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు చేసి పంచశీల జెండా ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 69వ దమ్మచక్ర పరివర్తన దీనోత్సవాన్ని పురస్కరించుకోని కాగజ్‌నగర్‌లో మిరాతాయి అంబేద్కర్ బౌద్ధ దమ్మ దీక్ష భూమినందు భారతీయ బౌద్ధ మహాసభ వారి ఆధ్వర్యంలో 23వ దమ్మ చక్ర పరివర్తన మహోత్సవం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ బిక్షువులు మాతరామయి మహిళ మండలి బౌద్ధమహసభ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి తిరుపతి



**లక్షెట్టిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్‌లో 25, 26, 27 తేదీల్లో జరిగాయి. ఈ మహాసభల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి తిరుపతి విద్యార్థి ఉద్యమాలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. తిరుపతి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## పకడ్బందీగా మద్యం షాపుల లక్కీడ్రా

### - ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ సమక్షంలోలక్కీ దరఖాస్తుదారుల ఎంపిక

**ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

నూతన మద్యం పాలసీ 2025–27లో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని 32 మద్యం దుకాణలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అబ్కారీ శాఖ అధికారి జ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సమక్షంలో సోమవారం లక్కీ డ్రాను నిర్వహించారు. జిల్లాలో 32 మద్యం దుకాణాలకు గాను 680 దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. జిల్లాలోని 32 మద్యం దుకాణాలకు గాను 25 దుకాణాలకు మాత్రమే లక్కీ డ్రాను తీశారు. మిగిలిన ఏడు షాపులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్కీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లక్కీ డ్రాలో మద్యం దుకాణాలను సొంతం చేసుకున్న వారి వివరాలను పరిశీలిస్తే.... దుకాణం నెంబర్ 1 వసంత్ రావు, 2 గాజుల అశోక్3 వినోద్, 4 జగన్, 5 సంతోష్ కుమార్, 6 రజిత, 7 సుదర్శనం, 8 సంతోష్, 11 ప్రహల్లాద్, 12 నరేష్13 రవీందర్ గౌడ్, 15 అశ్విని, 16 లక్ష్ముుముుు్మణ్ కుమార్, 17 శ్రీకాంత్ రెడ్డి, 18 డి.వైకుంఠం,19 ఆర్. వైకుంఠం 20 విట్టల్, 21 నికిత, 23 నగేష్, 24 ఉపేంద్ర చారి, 25 సంపత్ కుమార్, 26 విగ్నేష్, 27 బావాజీ, 28 మల్లికార్జున్ గౌడ్, 29 మల్లేష్ లు నూతన మద్యం దుకాణలను దక్కించుకున్నారు. 9,10,14,22,30,31,32 మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహించలేదు. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటి నుంచి వారికి షాపులు కేటాయించనున్నట్లు అధికారులు తెలిపారు.



## మెరుగైన వైద్య చికిత్సల కోసం ఎల్ఓసి అందజేత

**కాగజ్‌నగర్ రూరల్,అక్టోబర్ 27 ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పెంచికల్పేట్ మండలం మెట్లగూడ గ్రామానికి చెందిన చౌదరి రోజా చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1.40 లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్‌ను వారి కుటుంబ సభ్యులకు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జునగరి మధుకర్, బండి ప్రభాకర్, రాగుండి సుమన్ ఉన్నారు.

## వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

### - ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ పురపాలక సంఘం పరిధిలో వ్యాపారం నిర్వహించుకునే వ్యాపార సముదాయాల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యజమానులకు పురపాలక చట్టం 2019 ప్రకారం నోటీసులు జారీ చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు సూచించారు. వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.



## పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి

**సిరికొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

సిరికొండ పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని సిరికొండ ఏఎస్సై రమేష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ అనేక మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మదన్, శివ, యోగేష్, అర్జున్, యువకులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా వంకుడోతూ సురేష్

**కెరమెరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వంకుడోతు సురేష్ సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది శాలువాతో సన్మానించి సగౌరవంగా ఆహ్వానించారు.



# కుష్టు రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**- రాష్ట్ర బృందం సభ్యులు, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్**

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కుష్టు రహిత సమాజ నిర్మాణానికై వైద్య సిబ్బందితో పాటు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కుష్టువ్యాధి నివారణ విభాగం రాష్ట్ర బృందం సభ్యులు, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి పీహెచ్‌సిని రాష్ట్ర బృందం సభ్యులు సందర్శించి పలు రికార్డులు, రిపోర్టులను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటి ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. కుష్టువ్యాధి సర్వప (ఎల్‌సిడిసి)పై పూర్తిగా అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి నియంత్రణకై



ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతుందన్నారు. వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వైద్య సిబ్బంది సేవలను అందించాలన్నారు. రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు డిపిఎంఓ సకలరెడ్డి, ఏపీఎంఓ అరుణ, డిఎస్‌ఓ సురేందర్, జిల్లా అధికారి శ్యామ్‌లాల్, హెచ్‌ఈఓ బి. కోటేశ్వర్, సీహెచ్‌ఓ రాజేందర్, పీహెచ్‌సి ఎంఓ డాక్టర్ కౌసర్‌ఖాన్, నరేష్, పీహెచ్‌సి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్ ఎంపీడీఓగా సిహెచ్ ఉజ్వల్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓగా సీహెచ్ ఉజ్వల్‌కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల గ్రూప్1లో ఎంపీడీఓగా నియమితులై ట్రైనింగ్ పూర్తి చేసుకొని మొదటిసారిగా కాగజ్‌నగర్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమకు తెలియజేయాలని వాటిని పరిష్కరించే దిశగా తాము కృషిచేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిత్యవసర సరుకుల పంపిణీ

**వాంకిడి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సరికేపల్లి గ్రామంలో మొత్తం 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరులు ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాన్ని స్మరించుకుంటూ, సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతి చేకూరుస్తాం అని తెలిపారు. పోలీసు శాఖ కేవలం చట్టం అమలు చేయడమే కాకుండా, ప్రజల మధ్య సానుభూతిని పెంచే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందని ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో వాంకిడి పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫీజుల తేదీలను పొడిగించాలి

**- పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీకాంత్ డిమాండ్**

**లక్షెట్టిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట డిగ్రీ కళాశాలలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వం నిర్వహించి, డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీలను పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజులు నేటితో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీలను పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్, అజయ్, ఆంజనేయులు, విజయ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.






## మందమర్రి జీఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**మందమర్రి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ విచ్చేసి అందరికీ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ప్రసంగిస్తూ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంస్థలతో పాటు మన సింగరేణి సంస్థలో కూడా ఈ సంవత్సరం తేదీ 27.10.2025 నుండి 02.11.2025 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సింగరేణిలోని అన్ని గనులు డిపార్ట్మెంట్లో నిర్వహించబడతాయి. కేంద్ర విజిలెన్స్ కమిషన్ వారి ఆదేశానుసారం 1987వ సంవత్సరము నందు మన సింగరేణి కంపెనీలో నిఘా విభాగం (విజిలెన్స్ విభాగం) ఏర్పాటు చేయబడినది అని అన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, బి. వెంకన్న ఐఆర్టిఎస్ ఆధ్వర్యంలో ఈ విజిలెన్స్ విభాగం పనిచేస్తుంది. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయుటే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశమనీ, మన సంస్థలో కూడా ఏమైనా అక్రమాలు జరుగుతున్నాయని గమనించినచొ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగలరు. అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయి దేశ ప్రగతికి అవరోధం అయిన అవినీతిని నిరోధించు బాధ్యత ఏ కొద్ది మంది మీదనో వదిలివేయకుండా, ప్రతి ఉద్యోగి అవినీతి వలన దేశానికి సంస్థలకు జరిగే నష్టాన్ని గుర్తించి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే ఈ సమస్యను అధిగమించగలమని అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు మరియు అధికారులకు వ్యాసరచన పోటీలు, సింగరేణి స్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విజిలెన్స్ ఖగసమగ్రత ప్రతిజ్ఞగా చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ రవి, సీనియర్ పిఓ సత్యనారాయణ మరియు జనరల్ మేనేజర్ కార్యాలయ హెచ్‌ఓడిలు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

**లక్షెట్టిపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, నల్ల బారిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి, కొనుగోలు సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అచల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో లక్షెట్టిపేట తాసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అచల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్ మాట్లాడుతూ.. రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన పంట పత్తి వర్షాల కారణంగా నల్లబారి పోతుంది. దీని సాకుగా చూసుకొని సీసీఐ సెంటర్లు పత్తి నల్ల మారుతుంది. ఇందులో తేమ శాతం ఎక్కువ ఉంది. అని కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పెడతా ఉన్నారు. అకాల వర్షాలతో పత్తి వేపు సరిగ్గా రాక అట్ల పంట నష్టపోయిన రైతులు పెట్టిన పెట్టుబడి రాక రైతులు వస్తా పడుతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సెంటర్లలో రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూసి పత్తికి వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వర్షాల కారణంగా వరి ధాన్యం కింద పడిపోయి, వర్షాల కారణంగా వరి ధాన్యం తడిసి మొలికెత్తే పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి కావాల్సిన మోలిక సౌకర్యాలు కొనుగోలు సెంటర్లలో కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. కనీసం పంటకు రక్షణ కల్పించలేకపోతున్నారని దుయ్యబెట్టారు. అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, పాలకుల చేతలు గడప దాటడం లేదని ఎద్దేవ చేశారు. ఐకెపి సెంటర్స్ లలో దాన్యం తడవకుండా తాట్ పత్రిలు అందిచాలని డిమాండ్ చేశారు. రైతుల కు కావలసిన అన్ని రకాల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లో నిబంధనలు పాటించాలి. కనీసం టోల్ ఫ్రీ సిస్టం పెట్టాలని తెలిపారు. లేనియెడల పెద్ద మొత్తంలో రైతు అందర్నీ ఏకం ఉద్యమాన్ని ఉద్రుత్వం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచల భారత రైతుకూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్, శంకరి సత్యం, నాయకులు సాగర్, రవి, కిష్టన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాల కల్పన

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



## - మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**నస్పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ, సూర్యనగర్ కాలనీ వాసులు గత కొద్ది రోజులుగా తమ కాలనీకి నల్లా నీరు రావడం లేదని, నీటిని అందించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన భూపతి జగన్ మోహన్ తన తండ్రి పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మండలం వేంపల్లి గ్రామానికి చెందిన రాయిలి సత్యం తాను తన భూమి హద్దుగా కొలత కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన నేతుల సత్తయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన జె.బాలక్క, ఎస్.సి. కాలానికి చెందిన ఎన్.లక్ష్మి, భూపెల్లి లావణ్యలు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. బెల్లంపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధులు తమ దరఖాస్తులో సేంద్రీయ ఉత్పత్తుల అవుట్‌లెట్ కొరకు స్థలం కేటాయించాలని కోరారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామానికి చెందిన ఇందూరి కిష్టయ్య తన కుమారుడు తన భూములు లాక్కొని ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టాడని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**జైపూర్, అక్టోబర్ 27, ప్రభాత వార్త**



సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ దేశమైన అభివృద్ధిలో ముందంజలో ఉండాలంటే ఆ దేశంలో అవినీతి ఉండకూడదని అన్నారు. మనదేశంలో విజిలెన్స్ అధికారుల అవగాహన కార్యక్రమాల వల్ల కొంత మేర అవినీతి తగ్గిందని ఇంకా సమూలంగా అవినీతిని నిర్మూలిస్తేనే మన దేశం బాగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. అలాగే వ్యక్తిగత విజిలెన్స్ నిజాయితీ ప్రతి ఉద్యోగికి, వ్యక్తికీ ముఖ్యమన్నారు. మన సంస్థ యొక్క అభివృద్ధికి ప్రతి ఉద్యోగి వ్యవస్థాపకమైన విధానాలను సమర్థవంతంగా పాటించడమే కాకుండా న్యాయంగా నిజాయితీగా కూడా ఉండాలన్నారు. తద్వారా సంస్థ అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా వివిధ విభాగాల ఉద్యోగులలో సామర్థ్య పెంపుదల, సంస్థ ఆస్తుల పరిరక్షణకై చర్యలు, డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించే కార్యక్రమం మొదలగు వాటిని చేపట్టుటకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. విజిలెన్స్ విభాగాధిపతి శ్రీ రామ బ్రంహం మాట్లాడుతూ అవినీతిని నిర్మూల్నిచడం ఒక వ్యక్తి లేక ఒక డిపార్ట్మెంట్ వల్ల మాత్రమే కాదని, దానికి ప్రతి అధికారి, ఉద్యోగి సహకరించాలని కోరారు. అవినీతి, బంధుప్రీతి, ఉద్దేశపూర్వక చర్యలు, ఎవరికైనా ప్రయోజనం చేకూర్చడం, నిర్దేశించిన విధానాన్ని పాటించడంలో వైఫల్యం చెందడం, ఇలాంటి వాటి వల్ల అర్హులకు రావలసిన ప్రయోజనాలు వారికి అందవు అలాగే సంస్థ వనరులు, డబ్బు నష్టపోవడమే కాకుండా అభివృద్ధి కూడా కుంటుపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వారి కార్యకలాపాలలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేస్తూ, ఏదైనా అవకతవకలు ఉంటె గుర్తించి విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. తద్వారా సంస్థను కాపాడిన వారమవుతామన్నారు. ఫిర్యాదుదారుల వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజిలెన్స్ పోస్టర్‌ను, కరపత్రాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమములో జిఎం ఎం నరసింహారావు, జీఎం(పిసిఎస్) అండ్ చీఫ్(ఓ అండ్ ఎం) మదన్మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డిజీఎం (1న800 ఎం డబ్ల్యు) వేణుగోపాల్ , డీజీఎం(ఈ అండ్ ఎం) డి పంతులా గారు, డీజీఎం(పర్సనల్), డి కిరణ్ బాబు, విజిలెన్స్ అధికారులు ఓదెలు, శ్రీహరి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మామడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో గల బంక చిన్నమ్మ, ఎల్లన్న దంపతుల కుమారుడు బంక భీమేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించాడు విషయం తెలుసుకున్న అతడి పదవ తరగతి బ్యాచ్ 20112012, తోటి స్నేహితులు భీమేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి, ఆర్థికంగా 25000 సాయం అందించారు

